www.aksharadarbar.com
మంగళవారం 29, మే 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :97 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

కాకతీయ కళాతోరణం అంటే
ఎందుకంత కోపం

చార్మినార్ చిహ్నమంటే మీకెందుకంత చిరాకు : కేటీఆర్

04

చార్మినార్ చిహ్నంటే మీకెందుకంత చిరాకు, కాకతీయ కళాతోరణం అంటే ఎందుకంత కోపమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ ను ను ప్రశ్నించారు. ఇదేం రెండు నాల్కల వైఖరి? ఇదెక్కడి మూర్ఖపు ఆలోచన అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

– అక్షర దర్బార్, హైదరాబాద్

ఏసీబీ పంజా

- రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ ఆఫీసుల్లో దాడులు
- ఆర్టీవో కార్యాలయాల్లో విస్తృత సోదాలు
- అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల్లోనూ తనిఖీలు
- నగదు, లైసెన్సు, రెన్యువల్, ఫిట్నెస్ పత్రాలు స్వాధీనం
- అదుపులో అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు
- మానుకోట డీటీసీపైనా చర్యలకు అవకాశం
- రవాణా శాఖలో కుదుపు... అక్రమార్కుల్లో కలకలం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మంగళవారం పంజా విసిరింది . వివిధ జిల్లాల్లో రవాణా శాఖ కార్యాలయాలు, అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల్లో దాడులు నిర్వహించింది. ఏసీబీ అధికారులు విస్తృత తనిఖీలు జరిపారు. నల్గొండ, కరీంనగర్, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ఆర్టీవో కార్యాలయాలు, నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల అంతర్రాష్ట్ర చెక్ పోస్టులలో సోదాలు నిర్వహించారు. ఆర్టీవో కార్యాలయాలు, అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల్లో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఆర్టీవో కార్యాలయాల్లో చెక్ పోస్టుల్లో పనిచేస్తున్న ఏజెంట్లు, ప్రైవేటు వ్యక్తులను పలువురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు పలు చోట్ల భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఆర్టీఓ ఏజెంట్లు, ప్రైవేట్ వ్యక్తులను, అధికారులను, సిబ్బందిని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. ఈ ఆకస్మిక దాడులు రవాణా శాఖలో కలకలం రేపింది.

- అక్షర దర్బార్, హైదరాబాద్/ మహబూబాబాద్

03

కవిత బెయిల్‌పై ఉత్కంఠ

ఢిల్లీ హైకోర్టులో ముగిసిన ఇరు వర్గాల వాదనలు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్ పై ఉత్కంఠత నెలకొంది. ఢిల్లీ హైకోర్టులో ఇరు వర్గాల వాదనలు ముగిశాయి. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై సోమవారం ఆమె తరుపు లాయర్ల వాదనలు విన్న జడ్జీ స్వర్ణకాంత శర్మ.. మంగళవారం దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐ తరుపు లాయర్ల వాదనలు విన్నారు. ఇరు వైపుల వాదనలు ముగియడంతో కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. దీంతో కవితకు బెయిల్ వస్తుందా..? రాదా..? అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. – అక్షర దర్బార్, ఢిల్లీ

03

చిహ్నంలో మార్పు అవసరం

ఫోన్ ట్యాపింగ్ పై పోలీసులకు పూర్తి స్వేచ్ఛ

సీఎం రేవంత్ రెడ్డి సోనియాతో భేటీ

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధికారం మారాక జరిగిన బదిలీల్లో కొన్ని వస్తువులు మాయం అయ్యాయని, అందుకు ఎవరు బాధ్యులో తేల్చే క్రమంలో ట్యాపింగ్ అంశం బయటకు వచ్చిందని తెలిపారు. ఈ కేసులో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్న ఆయన, అన్నింటికీ సీబీఐ అనే కేటీఆర్, హరీశ్ రావు ట్యాపింగ్ కేసుపై మాత్రం ఎందుకు అడగడం లేదంటూ ప్రశ్నించారు. ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని కలిశారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆమెను సీఎం ఆహ్వానించారు.

04

– అక్షర దర్బార్, ఢిల్లీ

విత్తన షాపులపై దాడులు

- వెలుగులోకి విత్తన డీలర్ల అక్రమాలు
- రైతులకు తప్పుడు బిల్లుల అందజేత
- వరంగల్ లోని ఓ దుకాణంలో ప్యాకెట్లు సీజ్
- మరో విత్తన డీలర్ ఇంట్లో ప్యాకెట్ల పట్టివేత
- బొల్లికుంటలోనూ దాడులు
- పాల్గొన్న టాస్క్ ఫోర్స్, వ్యవసాయ శాఖ అధికారులు

02

వరంగల్ జిల్లాలో విత్తన దుకాణాలపై పోలీసు శాఖలోని టాస్క్ ఫోర్స్, వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం సంయుక్తంగా దాడులు జరిపారు. అక్రమాలకు ఒడిగడుతున్న విత్తన డీలర్లను గుర్తించారు. వరంగల్ స్టేషన్ రోడ్డులోని రఘురామ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ దుకాణంలో యూఎస్ 7067 రకానికి చెందిన 315 పత్తి విత్తనాల ప్యాకెట్లను సీజ్ చేశారు. ఈ దుకాణ యజమాని పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఇచ్చిన బిల్లుల్లో తప్పులు ఉన్నట్లు టాస్క్ ఫోర్స్, వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. వరంగల్ ఏకశిలా నగర్ లో విత్తన డీలర్ భాస్కర్ రెడ్డి ఇంట్లో వివిధ కంపెనీలకు చెందిన 37 పత్తి విత్తన ప్యాకెట్లను పట్టుకున్నారు. – అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

04

తెలంగాణలో వరుస బాంబు బెదిరింపు ఫోన్స్ కాల్స్ తీవ్ర కలకలం రేపుతున్నాయి. బేగంపేటలోని ప్రజాభవన్‌లో బాంబ్ పెట్టామని.. కాసేపట్లో కూల్చేస్తామంటూ మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయగా.. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు బాంబ్ స్క్వాడ్ బృందం ద్వారా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి బాంబ్ లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఫేక్ కాల్ చేసిన వ్యక్తి ఎవరు అనే దానిపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై ఓ పక్క విచారణ జరుగుతుండగానే హైదరాబాద్‌లోని నాంపల్లి హైకోర్టుకు బాంబు బెదిరింపు కాల్ రావడం కలకలం రేపింది. – అక్షర దర్బార్, హైదరాబాద్

బాంబు బెదిరింపు కాల్స్

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

పట్టుబడిన నగలను పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

దుబాయ్ వెళ్లేందుకు చోరీలు..

- అంతర్ జిల్లా దొంగ అరెస్టు
- నిందితుడి నుంచి రూ.22 లక్షల విలువైన సొత్తు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సీపీ ఝా

అక్షర దర్బార్, హనుమకొండ: సొంత ఇంటి నిర్మాణంతో పాటు దుబాయ్ వెళ్ళేందుకు చోరీలకు పాల్పడతున్న అంతర్ జిల్లా దొంగను సిసిఎస్, మట్టేవాడ పోలీసులు కలిసి అరెస్టు చేసారు. అరెస్ట యిన నిందితుడి నుంచి సుమారు రూ.22లక్షల విలువైన 270 గ్రాముల బంగారు అభరణాలతో పాటు, రెండు ద్విచక్రవాహనాలు, రూ.50వేల నగదు, ఒక మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. ఈ అరెస్టుకు సంబందించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం వివరా లను వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం సంకేపల్లి గ్రామానికి చెందిన జింక నాగరాజు సిద్దిపేట జిల్లా చేర్యాలలో నివాసం ఉంటున్నాడు. బైక్ మెకానిక్‌గా పనిచేస్తూనే బైక్ ల క్రయవిక్రయాలతో వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో పెద్ద మొత్తంలో సులభంగా సంపా దించాలనే ఆలోచనతో ద్విచక్ర వాహనాలు చోరీ చేసి వాటిని అమ్మి డబ్బును జమ చేయాలనుకున్నాడు. ఈ ఆలోచనతో నిందితుడు 2011 నుంచి కరీంనగర్, జమ్మికుంట, కామారెడ్డి, సిద్దిపేట, వేములవాడతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడి పోలీసులకు చిక్కి జైలు పాలైనాడు.

ఇండ్లల్లో చోరీలు

జైలు జీవితం అనంతరం కూడా నిందితుడిలో ఎలాంటి మార్పు రాలేదు. ద్విచక్రవాహనాలే కాకుండా తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు సిద్ధపడ్డాడు. 2016 నుంచి 2022 వరకు వరంగల్, జనగామ, సిద్దిపేట, భూపాలపల్లి జిల్లాల్లో మొత్తం 38కి పైగా తాళం వేసివున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడటంతో సంబందిత పోలీస్ స్టేషన్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. గతేడాది మార్చిలో జైలు నుంచి విడుదలైన నిందితుడు తాను సొంత ఇంటి నిర్మాణంతో పాటు, దుబాయికి వెళ్ళేందుకు అవ సరమైన డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో మరో మారు చోరీలకు తెగపడ్డాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధితో పాటు జగిత్యాల, యాదాద్రి జిల్లాలో మొత్తం 20 చోరీలకు పాల్పడ్డాడు. వీటిలో మట్టెవాడ, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చొప్పున, ఇంతేజార్‌గంజ్, కేయూసీ, హనుమకొండ, ఐనవోలు, నల్లబెల్లి, జనగామ, బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడగా, మట్టెవాడ, సుబేదారి పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు బైక్ లు చోరీ చేశాడు. జగిత్యా లలో నాలుగు చోరీలు, యాదాద్రిలో ఒక చోరీకి పాల్పడ్డాడు. ఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు వరంగల్ సీపీ అదేశాల మేరకు ట్రైనీ ఐపీఎస్ శుభం నాగ్ అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. చోరీలు జరిగిన ప్రదేశాల్లో పోలీసులకు లభించిన అధారాలతో పాటు ప్రస్తుతం పోలీసుల వద్ద ఉన్న టెక్నాలజీని వినియో గించి నిందితుడుని గుర్తించి నిఘా ఏర్పాటు చేసారు. ఈ క్రమంలో మంగళవారం నిందితుడు చోరీ చేసిన బంగారు అభరణాలను అమ్మేందుకు ద్విచక్రవాహ నంపై వస్తున్నాడనే పక్కా సమాచారంతో దొంగను పట్టుకునేందుకు మట్టెవాడ, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా ఆర్.ఎన్.టి రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహించారు. ద్విచక్రవాహనంపై వస్తున్న నిందితు డిని పోలీసులు తనిఖీ చేశారు. నిందితుడి వద్ద బంగారు అభరణాలు, పెద్ద మొత్తంలో నగదు లభించ డంతో అదుపులోకి తీసుకొని విచారించగా తాను చేసిన చోరీలను పోలీసుల ఎదుట అంగీకరించాడు. కాగా, నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ట్రైనీ ఐపీఎస్ శుభం నాగ్‌తో పాటు సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్‌బారీ, అదనపు డీసీపీ రవి, వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, సీసీఎస్, మట్టేవాడ ఇన్ స్పెక్టర్లు అబ్బయ్య, తుమ్మ గోపి, అసిస్టెంట్ అనాటికల్ అఫీసర్ సల్మాన్‌పాషా, సీసీఎస్ ఏఎస్ఐ శివకుమార్, హెడ్ కానిస్టేబుళ్లు నజీం, ఆహ్మాద్, జంపయ్య, కానిస్టే బుళ్ళు మధుకర్, రాములు, వెంకన్న, కిరణ్‌కుమార్, నజీరుద్దీన్, శ్రీకాంత్‌తో పాటు మట్టేవాడ ఎస్.ఐ కుమార్, కానిస్టేబుళ్లు అలీ, హరికుమార్, రాజేందర్, ఐటీ కోర్ టీం కానిస్టేబుళ్లు నగేష్, ప్రవీణ్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఝా అభినందించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, సీపీ

ఓట్ల లెక్కింపుపై వీసీ

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : జూన్ 4న నిర్వహించనున్న లోకసభ ఎన్నికల ఓట్లు లెక్కింపు ప్రక్రియపై మంగళవారం హైదరాబాద్ నుండి ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో ఆయన వీసీ నిర్వహిం చారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ ప్రావీణ్య, సీపీ అంబర్ కిషోర్ ఝా, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంట్లో ఎవరు లేని సమయంలో చోరీ

అక్షర దర్బార్, వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణంలోని గుజ్జ ఆనందరావు ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడ్డారు. గేటు దూకి ఇంట్లోకి చొరబడిన దొంగలు తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న నగదు, బంగారు నగలు ఎత్తుకుపోయినట్లు బాధితులు తెలిపారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేస్తున్నారు. గుజ్జ ఆనందరావు కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాదుకు సొంత పని నిమిత్తం వెళ్ళగా సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో దొంగలు చోరీకి పాల్పడ్డారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

అక్షర దర్బార్ మల్హర్ : చికిత్స పొందుతూ మండలంలోని ఆన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన జక్కనపల్లి నరేష్ (35) అనే యువకుడు మృతి చెందాడు. కొయ్యూరు ఎస్సై నరేష్ పూర్తి కథనం ప్రకారం ఆన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన నరేశ్ ఈ నెల 21న ఇంటివద్ద ఉన్న మామిడి చెట్టు ఎక్కి మామిడి కాయలు కొస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చె ట్టు పై నుంచి జారి పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యు లు చికిత్స కోసం భూపాలపల్లి ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రికి తర లించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లుగా ఎస్సై తెలిపారు. మృతుడి బావమరిది రాజబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

జట్లను ఎంపిక చేస్తున్న ప్రెస్ క్లబ్ కార్యవర్గం

వాహనదారులకు జరిమానా

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ ఒకరికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.1000 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 16 మందికి రూ.15,900 జరిమానా విధించినట్లు సిఐ పేర్కొన్నారు.

జట్ల ఎంపిక ప్రారంభం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : ప్రెస్ క్లబ్ సభ్యులకు క్రీడా పోటీల్లో భాగంగా పేర్లు నమోదు చేసుకున్న క్రీడాకారులతో జట్ల ఎంపికను క్లబ్ కార్యవర్గం మంగళవారం ప్రారంభిం చింది. సీనియర్ క్రీడాకారులు, క్రీడా అధికారుల సూచనలను పరిగణనలోకి తీసుకుని జట్ల ఎంపిక జరుగుతున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్ తెలిపారు. కొందరు క్లబ్ సభ్యులు కాని వారు క్రీడల కోసం పేర్లు నమోదు చేసుకున్నారని, క్లబ్ సభ్యులు కాని వారికి క్రీడా పోటీల్లో అవకాశం కల్పించవద్దని కమిటీ నిర్ణయించి నట్లు వారు పేర్కొన్నారు. క్రీడల నిర్వహణ కోసం క్లబ్ కార్యవ ర్గంలోని అందరూ భాగస్వామ్యం కావాలని నిర్ణయించి, పలు కమిటీలు వేసుకుని బాధ్యతలు తీసుకోవటం జరిగిందని వివ రించారు. కార్యక్రమంలో శ్యాం, నయీం, విజయ్ పాల్గొన్నారు.

విత్తన షాపులపై దాడులు

- వెలుగులోకి విత్తన డీలర్ల అక్రమాలు
- రైతులకు తప్పుడు బిల్లుల అందజేత
- వరంగల్ లోని ఓ దుకాణంలో ప్యాకెట్లు సీజ్
- మరో విత్తన డీలర్ ఇంట్లో ప్యాకెట్ల పట్టివేత
- బొల్లికుంటలోనూ దాడులు
- పాల్గొన్న టాస్క్ ఫోర్స్, వ్యవసాయ శాఖ అధికారులు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ జిల్లాలో విత్తన దుకాణాలపై పోలీసు శాఖలోని టాస్క్ ఫోర్స్, వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం సంయుక్తంగా దాడులు జరిపారు. అక్రమాలకు ఒడిగడు తున్న విత్తన డీలర్లను గుర్తించారు. వరంగల్ స్టేషన్ రోడ్డులోని రఘురామ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ దుకాణంలో యూఎస్ 7067 రకానికి చెందిన 315 పత్తి విత్తనాల ప్యాకెట్లను సీజ్ చేశారు. ఈ దుకాణ యజమాని పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఇచ్చిన బిల్లుల్లో తప్పులు ఉన్నట్లు టాస్క్ ఫోర్స్, వ్యవసాయ శాఖ అధికా రులు గుర్తించారు. వరంగల్ ఏకశిలా నగర్ లో విత్తన డీలర్ భాస్కర్ రెడ్డి ఇంట్లో వివిధ కంపెనీలకు చెందిన 37 పత్తి విత్తన ప్యాకెట్లను పట్టుకున్నారు. మేరీమాత విత్తన దుకాణానికి చెందిన యజమాని భాస్కర్ రెడ్డి దుకాణంలో నిలువ చేయాల్సిన ఈ విత్తన ప్యాకెట్లను ఏకశిలా నగర్ లోని తన ఇంట్లో నిల్వచేసినట్లు టాస్క్ ఫోర్స్, వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఖిలావరంగల్ మండలం లోని బొల్లికుంట వద్ద కూడా ఓ విత్తన దుకాణం పై టాస్క్ ఫోర్సు, వ్యవసాయ శాఖ అధికారులు దాడులు జరిపారు. బొల్లికుంట వద్ద జరిగిన తనిఖీల వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది. ఈ దాడుల్లో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉషా దయాల్, అసిస్టెంట్ డైరెక్టర్ నగేష్, మండల వ్యవసాయ అధికారి విజ్ఞాన్, టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్లు రవికుమార్, రాజు, ఎస్సైలు అహ్మద్ పాషా, శరత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విత్తన ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

- రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ ఆఫీసుల్లో దాడులు
- ఆర్టీవో కార్యాలయాల్లో విస్తృత సోదాలు
- అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల్లోనూ తనిఖీలు
- నగదు, లైసెన్సు, రెన్యువల్, ఫిట్ నెస్ పత్రాలు స్వాధీనం
- అదుపులో అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు
- మానుకోట డీటీసీపైనా చర్యలకు అవకాశం
- రవాణా శాఖలో కుదుపు... అక్రమార్కుల్లో కలకలం

ఆర్టీవో కార్యాలయాలపై ఏసీబీ పంజా..!

అక్షర దర్బార్, హైదరాబాద్/ మహబూబాబాద్:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మంగళవారం పంజా విసిరింది. వివిధ జిల్లాల్లో రవాణా శాఖ కార్యాలయాలు, అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల్లో దాడులు నిర్వహించింది. ఏసీబీ అధికారులు విస్తృత తనిఖీలు జరిపారు. నల్గొండ, కరీంనగర్, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ఆర్టీవో కార్యాలయాలు, నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులలో సోదాలు నిర్వహించారు. ఆర్టీవో కార్యాలయాలు, అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల్లో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఆర్టీవో కార్యాలయాల్లో చెక్ పోస్టుల్లో పనిచేస్తున్న ఏజెంట్లు, ప్రైవేటు వ్యక్తులను పలువురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు పలు చోట్ల భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఆర్టీఓ ఏజెంట్లు, ప్రైవేట్ వ్యక్తులను, అధికారులను, సిబ్బందిని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. ఈ ఆకస్మిక దాడులు రవాణా శాఖలో కలకలం రేపింది.

ఆర్టీవో ఆఫీసుల్లో..

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో ఫైళ్లను అధికారులు పరిశీలించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు జరుపుతున్న సమాచారం తెలుసుకున్న ఏజెంట్లు, ప్రైవేటు వ్యక్తులు ఆర్టీవో కార్యాలయం నుంచి వెళ్లిపోయినట్లు తెలిసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మలక్ పేట, బండ్లగూడ ఆర్టీవో కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు జరిపారు. సిద్దిపేట, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రాల్లోని ఆర్టీవో కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో అనేక అక్రమాలు బయటపడ్డాయి. దాడుల సమాచారం తెలియగానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర జిల్లాల్లోని ఆర్టీవో కార్యాలయాల్లో పనిచేస్తున్న ఏజెంట్లు ప్రైవేట్ వ్యక్తులు జారుకున్నారు. రవాణా శాఖ అధికారులు అప్రమత్తమై కార్యాలయాల్లోని తమ సిబ్బందిని అలర్ట్ చేశారు. కార్యాలయాల నుంచి ప్రైవేట్ వ్యక్తులు, ఏజెంట్లను బయటకు పంపించారు. లెక్కకు రాని డబ్బు కార్యాలయాల్లోని తమ సిబ్బంది వద్ద ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

ఏకకాలంలో దాడులు

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీవో కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించడం కలకలం రేపుతోంది. మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, మహబూబాబాద్, నల్గొండతో పాటు పలు జిల్లాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. 12 ఏళ్ల తర్వాత ఆర్టీఏ కార్యాలయాల్లో జరుగుతున్న ఈ ఆకస్మిక తనిఖీల్లో పలువురు అధికారులను, సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. కొన్ని ఆర్టీవో కార్యాలయాల్లో ఏజెంట్లను, ప్రైవేటు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకొని వారి నుంచి లైసెన్సులు, రెన్యువల్ ఫిట్నెస్ పత్రాలను స్వాధీన పరుచుకున్నారు. కౌంటర్లలోని ఉద్యోగుల వద్ద లెక్కలు చూపని నగదు లభ్యమైనట్లు దాడులు జరిపిన ఏసీబీ అధికారులు ప్రకటించారు. ఏసీబీ సోదాల వల్ల దరఖాస్తుదారులను పోలీసులు నిలిపివేశారు. రవాణా శాఖలో జరుగుతున్న అవినీతిపై పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్న దరిమిలా ఏసీబీ అధికారులు ఈ దాడులకు దిగినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా ఇక్కడ ఏజెంట్ల ద్వారా జరుగుతున్న దందాపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే టాక్ వినిపించింది. ఈ నేపథ్యంలో ఏక కాలంలో మెరుపు దాడులతో విరుచుకుపడిన ఏసీబీ అధికారులు ప్రతి కార్యాలయంలో మూడు అంతకంటే ఎక్కువ టీమ్ లుగా విడిపోయి తనిఖీలు చేపట్టారు. ఒక టీమ్ బయట ఉన్న ఏజెంట్లను ఆరా తీస్తుండగా మరో టీమ్ కార్యాలయాల్లో ఉన్న అధికారులను ఇక మూడో టీమ్ కేవలం డీటీసీని మాత్రమే ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. మలక్ పేట, పాత బస్తీ బండ్లగూడ, టోలిచౌకి, మహబూబ్ నగర్ ఆర్టీవో కార్యాలయంలో తనిఖీలు చేపట్టి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.

- అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల్లో...

భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట చెక్ పోస్టులో తనిఖీలు చేపట్టి సిబ్బంది వద్ద అక్రమంగా ఉన్న రూ.35 వేలు స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా సాలూరు చెక్ పోస్టులో అనధికారికంగా విధుల్లో ఏడుగురు ప్రైవేటు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. ఆదిలాబాద్ జిల్లా బోరజ్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులో కూడా ఏసీబీ అధికారులు తనిఖీలు జరిపి అక్రమాలను గుర్తించారు. ఏసీబీ అధికారులు అంతరాష్ట్ర చెక్ పోస్టుల్లో ఆకస్మిక తనిఖీలు జరపడం సంచలనం కలిగించింది. ముఖ్యంగా ఈ చెక్ పోస్టుల వద్ద లారీలు, వ్యాన్ల ద్వారా సరుకులు రవాణా చేస్తున్న వ్యక్తుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్నట్లు ఏసీబీ అధికారుల దాడులతో వెల్లడైంది.

మహబూబాబాద్ ఆర్టీవోలో...

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయంలో ఏజెంట్ల వద్ద ఏసీబీ అధికారులు రూ. 45 వేలకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యాలయంలోని కౌంటర్లలో పనిచేస్తున్న రవాణా శాఖ ఉద్యోగుల వద్ద లెక్కకు మించిన డబ్బు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం నడుస్తున్నట్లు ఈ దాడుల్లో బహిర్గతమైంది. చలాన్ల ద్వారా కాకుండా నేరుగా డబ్బుతో ఇక్కడ పనులు జరుగుతున్నట్లు వెల్లడైంది. డీటీసీ గౌస్ పాషా వెహికిల్ డ్రైవర్ సుబ్బారావును ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ డ్రైవర్ వద్ద లైసెన్సులు, రెన్యువల్, ఫిట్ నెస్ పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. తినే పద్యంలో డీటీసీ గౌస్ పాషాపై శాఖ పరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏసీబీ తనిఖీలతో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది హడలెత్తిపోయారు. అనూహ్య రీతిలో జరిగిన ఏసీబీ సోదాలు రవాణా శాఖను కుదిపేశాయని చెప్పవచ్చు.

కవిత బెయిల్‌పై ఉత్కంఠ..!

అక్షర దర్బార్, ఢిల్లీ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్ పై ఉత్కంఠం నెలకొంది. ఢిల్లీ హైకోర్టులో ఇరు వర్గాల వాదనలు ముగిశాయి. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై సోమవారం ఆమె తరుపు లాయర్ల ఆర్గ్యూమెంట్స్ విన్న జడ్జి స్వర్ణకాంత శర్మ.. మంగళవారం దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐ తరుపు లాయర్ల వాదనలు విన్నారు. ఇరు వైపుల వాదనలు ముగియడంతో కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. దీంతో కవితకు బెయిల్ వస్తుందా..? రాదా..? అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన కవిత.. ఈ కేసులో తన అరెస్ట్ ను సవాల్ చేయడంతో పాటు బెయిల్ ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సోమవారం, మంగళవారం రెండు రోజుల పాటు విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు.. తాజాగా జడ్జిమెంట్‌ను రిజర్వ్ చేసింది. లిక్కర్ పాలసీ కుంభకోణంలో కవితది కీలక పాత్ర అని, కేసు విచారణ కీలక దశలో ఉన్న నేపథ్యంలో ఆమెకు బెయిల్ ఇవ్వొద్దని దర్యాప్తు సంస్థలు వాదిస్తుండగా.. అసలు ఈ కేసు నిందితుల జాబితాలో కవిత పేరు లేదని.. ఈ కేసులో అరెస్ట్ అయిన, అప్రూవర్లుగా మారిన నిందితులు స్టేట్మెంట్ల ఆధారంగా ఆమెను అరెస్ట్ చేశారని కవిత తరుపు లాయర్లు వాదించారు. దీంతో ఢిల్లీ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులు రైతులకు అమ్మితే పీడీ యాక్టు నమోదుచేసి జైలుకు పంపిస్తామని, విక్రయించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.రైతులను మోసం చేసే వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించినా, నిల్వ చేసినా, రవాణా చేసిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెచ్ టి కాటన్ విక్రయాలకు అనుమతి లేదన్నారు. కొనుగోలు చేసిన విత్త నాలు, ఎరువులు, పురుగు మందులకు రైతులు డీలర్ల నుండి రశీదులు తీసుకోవాలని సూచించారు. నకిలీ పత్తి విత్తనాలు ఉపయోగిస్తే భూసారం దెబ్బతింటుందని, ప్రభుత్వం ఆమోదించిన పత్తి విత్తనాలు మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాల సమాచారం తెలిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు గాని పోలీస్ అధికారులకు గాని తెలియజేయాలని తెలిపారు.

భూపాలపల్లిలో విత్తన షాపులను తనిఖీ చేస్తున్న డీఎస్పీ సంపత్ రావు

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

రాష్ట్ర చిహ్నంలో మార్పు అవసరం

ఫోన్ ట్యాపింగ్ పై పోలీసులకు పూర్తి స్వేచ్ఛ
సీఎం రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, ఢిల్లీ: రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధికారం మారాక జరిగిన బదిలీల్లో కొన్ని వస్తువులు మాయం అయ్యాయని, అందుకు ఎవరు బాధ్యులో తేల్చే క్రమంలో ట్యాపింగ్ అంశం బయటకు వచ్చిందని తెలిపారు. ఈ కేసులో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్న ఆయన, అన్నింటికీ సీబీఐ అనే కేటీఆర్, హరీశ్‌రావు ట్యాపింగ్ కేసుపై మాత్రం ఎందుకు అడగడం లేదంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో రాచరిక వ్యవస్థకు తావులేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలని అవి గుర్తుకువచ్చేలా రాష్ట్ర చిహ్నం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర గీత రూపకల్పన బాధ్యతలు అందెశ్రీకి అప్పగించామన్న ఆయన, రాష్ట్ర చిహ్న రూపకల్పన బాధ్యతలు నిజామాబాద్ వ్యక్తికి ఇచ్చినట్లు వివరించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు సమస్యపై నిపుణుల సూచనలతో ముందుకు వెళతామని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కాళేశ్వరం సమస్య 32 దంతాల్లో ఒక దంతం విరిగితే వచ్చేది కాదని, విరిగింది వెన్నుముక అని గుర్తు చేశారు. నీటిని నిల్వ చేసి విడుదల చేసే పరిస్థితి లేదన్న ఆయన, కాళేశ్వరం కరెంట్ బిల్లులు అన్నీ సముద్రంలో వదిలిన నీళ్లలాంటివని చెప్పారు. 52 టీఎంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయని, సముద్రంలోకి వెళ్లిన నీటికి కరెంట్ బిల్లులు కట్టామన్నారు. అధికార మార్పిడి తర్వాత చోటు చేసుకున్న అధికారుల బదిలీల్లో ఎస్ఐబీ కార్యాలయంలో కొన్ని వస్తువులు మిస్ అయినట్లు గుర్తించారని, ఈ క్రమంలోనే ట్యాపింగ్ వ్యవహారం బయటికి వచ్చిందని తెలిపారు. ట్యాపింగ్ వ్యవహారంపై ఇప్పటి వరకు సమీక్ష జరపలేదన్న రేవంత్ రెడ్డి, అధికారులు వారి పని వారు చేసుకుంటూ పోతున్నారని చెప్పారు. పోలీసుల పనిలో జోక్యం చేసుకుంటే ఏం జరుగుతుందో తనకు తెలుసునన్నారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి కార్యకలాపాలు తమ ప్రభుత్వం చేయదని ముఖ్యమంత్రి చెప్పారు. తీవ్రవాదులు, జాతి వ్యతిరేక శక్తుల విషయంలో ఫోన్ ట్యాపింగ్ జరగొచ్చని, అందుకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే ఎస్ఐబీ అధికారులు కేంద్ర నిఘా సంస్థలతోనే నేరుగా మాట్లాడతారు తప్ప, తనతో కాదన్నారు. 1980, 90ల నుంచి సేకరించిన డేటా అంతా ఉందో లేదో? బ్యాకప్ కూడా ఉందో లేదా దాన్ని కూడా మాయం చేశారో అంతా దర్యాప్తు అధికారులకు తెలుస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని ముఖ్యమంత్రి చెప్పారు. ఏ వ్యవస్థనూ ఇప్పటి వరకు దుర్వినియోగపర్చలేదన్న సీఎం రేవంత్, పక్కనున్న ఏపీలో ఎంత మంది అధికారులను మార్చారు? తెలంగాణలో ఎంత మందిని మార్చారో చూస్తే అర్థమవుతుందన్నారు. ఏ ఒక్క అధికారిపైనా ఎలాంటి ఆరోపణ రాలేదన్న సీఎం, ఒకవేళ అధికారులు తమకు అనుకూలంగా పని చేసి ఉంటే, ప్రతిపక్షాలు చూస్తూ కూర్చోవు కదా అన్నారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈదురు గాలుల కారణంగా చెట్లు పడిపోవడం, విద్యుత్ వినియోగం పెరగడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడంతో విద్యుత్ సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. పునరుద్ధరణ విషయంలో కొంత సమయం తీసుకుని ఉండొచ్చన్నారు. గతంలో ఎన్నడూ లేనంత విద్యుత్ డిమాండ్ తెలంగాణలో పెరిగిందన్న ఆయన, అందుకు అనుగుణంగా ఎక్కడా సమస్యలు రాకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత విద్యుత్కు సంబంధించిన అన్ని విషయాలు బయటపెడతామని స్పష్టం చేశారు.

సోనియాతో భేటీ

ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీని కలిశారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆమెను సీఎం ఆహ్వానించారు. జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ వేడుకలకు రావాల్సిందిగా ఆమెను కోరారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసి వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

కాకతీయ కళాతోరణం అంటే ఎందుకంత కోపం

చార్మినార్ చిహ్నమంటే మీకెందుకంత చిరాకు : కేటీఆర్

అక్షర దర్బార్, హైదరాబాద్: చార్మినార్ చిహ్నంటే మీకెందుకంత చిరాకు, కాకతీయ కళాతోరణం అంటే ఎందుకంత కోపమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ను ప్రశ్నించారు. ఇదేం రెండు నాల్కల వైఖరి? ఇదెక్కడి మూర్ఖపు ఆలోచన అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించమని హెచ్చరించారు. పౌరుషానికి ప్రతీకైన ఓరుగల్లు సాక్షిగా ప్రభుత్వ సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరిస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని పేర్కొన్నారు. చార్మినార్, కాకతీయ తోరణం రాచరికపు గుర్తులు కావని, వెయ్యేళ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు పేర్కొన్నారు. వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలని కేటీఆర్ పేర్కొన్నారు. జయజయహే తెలంగాణ గీతంలో ఏముందో తెలుసా అని ప్రశ్నించారు. కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప అనీ, గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్ అని వివరించారు. అధికారిక గీతంలో కీర్తించి! అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా అంటూ ప్రశ్నించారు.

ప్రజా భవన్ కు బాంబు బెదిరింపు కాల్స్

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణలో వరుస బాంబు బెదిరింపు ఫోన్ కాల్స్ తీవ్ర కలకలం రేపుతున్నాయి. బేగంపేట్‌లోని ప్రజాభవన్‌లో బాంబు పెట్టామని.. కాసేపట్లో కూల్చేస్తామంటూ మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయగా.. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు బాంబ్ స్క్వాడ్ బృందం ద్వారా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి బాంబు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఫేక్ కాల్ చేసిన వ్యక్తి ఎవరు అనే దానిపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై ఓ పక్క విచారణ జరుగుతుండగానే హైదరాబాద్‌లోని నాంపల్లి హైకోర్టుకు బాంబు బెదిరింపు కాల్ రావడం కలకలం రేపింది. నాంపల్లి కోర్టులో బాంబు పెట్టామని.. మరి కాసేపట్లో కూల్చేస్తామని ఆగంతకుడు పోలీసులకు కాల్ చేశాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు నాంపల్లి కోర్టులో బాంబ్ స్క్వాడ్ బృందాలతో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలో ఎలాంటి బాంబు ఆనవాళ్లు లభ్యం కాకపోవడంతో వచ్చింది ఫేక్ కాల్ అని నిర్ధారించి.. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. వెంట వెంటనే నగరంలోని ప్రముఖ ప్రదేశాల్లో బాంబులు పెట్టినట్లు బెదిరింపు కాల్స్ రావడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు.

మార్కెట్‌కు ఆరు రోజులు సెలవులు

జూన్6న పున: ప్రారంభం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు వరుసగా ఆరు రోజులు సెలవులు ఉన్నాయని మార్కెట్ అధికారులు తెలిపారు. జూన్ 1న శనివారం వారాంతపు యార్డు బంద్, 2న ఆదివారం, 3,4,5 తేదీల్లో లోకసభ ఓట్ల లెక్కింపు సందర్భంగా వరంగల్, హనుమకొండ కలెక్టర్లు సెలవు ప్రకటించారు. 6న అమావాస్య సందర్భంగా మార్కెట్ కు సెలవు అని తెలిపారు. తిరిగి 7న కార్యకలాపాలు పున:ప్రారంభమవుతాయని వివరించారు.

మాస్టర్ మైండ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్

అక్షర దర్బార్, నర్సంపేట : ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా నిర్వహిస్తున్న మాస్టర్ మైండ్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పలు విద్యా సంఘాల నాయకులతో కలిసి మంగళవారం ఎంఈవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. నర్సంపేట పట్టణంలో, వివిధ గ్రామాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసుకొని ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలను పాటించని మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్ధు, ప్రశాంత్, వినయ్, శ్రీకాంత్, ప్రమోద్, రఘు, వినీత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోకు వినతిపత్రం ఇస్తున్న నరేష్

లోతట్టు ప్రాంతాలపై అవగాహన అవసరం

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: రానున్న వర్షాకాలం నేపథ్యంలో శానిటరీ ఇన్ స్పెక్టర్లకు నగర వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంతాలపై సంపూర్ణ అవగాహన ఉండాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే పేర్కొన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో శానిటరీ ఇన్ స్పెక్టర్లతో మంగళవారం సమావేశం జరిగింది. ఐటీ నిపుణులు నగరంలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్

మాట్లాడుతున్న కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే

మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్లకు చెందిన శానిటరీ ఇన్ స్పెక్టర్లకు కేటాయించిన డివిజన్ లలో ముంపునకు గురయ్యే ప్రాంతాలపై పూర్తి పరిజ్ఞానం ఉండాలని, అట్టి సమస్యలకు పరిష్కారాన్ని చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలని అన్నారు. వర్షాల సమయంలో డ్రైన్లు పొంగడానికి గల కారణాలు తెలుసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో గార్బేజ్ డంపింగ్ అనుకున్న స్థాయి లో జరగడం లేదని అనధికారిక డంపింగ్ చేస్తే గుర్తించి పెనాల్టీ లు విధించాలని, ప్రతి నిత్యం ఉదయం మధ్యాహ్నం సాయంత్రం 3 దఫాలుగా డంపింగ్ జరగాలన్నారు. ఫాగింగ్ సక్రమంగా జరిగేలా ఎస్ఐ లు పర్యవేక్షణ జరపాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డా.రాజేష్, శానిటరీ సూపర్ వైజర్లు సాంబయ్య, నరేందర్, భాస్కర్, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, ఐటి నిపుణులు శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.